# నవభూమి వరంగల్

అనుబంధం

13 ఏప్రిల్,2025 ఆదివారం పేజీలు:6

www.epaper.navabhoomi.in




## పల్లా రాజేశ్వర్ రెడ్డిపై

# ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫైర్

- తల్లిపై పిచ్చి కుక్కలతో పోస్టులు పెట్టిస్తున్నాడు
- ఆ పోస్టులలో శ్రీహరి పేరును తీసేసి పెట్టుకొని చదువుకో
- పిచ్చి పిచ్చి పోస్టులు పెట్టేవారిలో ఎవ్వరిని వదిలి పెట్టను
- అనుచిత పోస్టులు పెట్టే వారిపై చట్టమే పని చేస్తుంది



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 12** జనగామ ఎమ్మెల్యే పల్లా.రాజేశ్వర్ రెడ్డిపై మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం.శ్రీహరి మ%శీ%డి పడ్డారు. జిల్లా కేంద్రంలోని ఎన్.ఎం.ఆర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథులుగాపాల్గొని మాట్లాడారు.పల్లా రాజేశ్వర్రెడ్డి ఆరోపణలు, విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు పదే పదే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే పదవీకి రాజీనామాకు చేయాలని అంటున్నాడని అధి ప్రస్తుతం పార్టీ ఫిరాయింపుల విషయంకోర్టులోఉందన్నారు సుప్రీంకోర్టు తీర్పుకుకట్టుబడిఉంటానన్నారు 10ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో 36మంది ఎమ్మెల్యేలు పార్టీ మారి బిఆర్ఎస్లో చేరారని అట్టి విషయం రాజేశ్వర్ రెడ్డికి తెలియదా?అని ప్రశ్నించారు.వేరే పార్టీలో గెలుచిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కట్టబెట్టింది నిజం కదా అని పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బిఆరఎస్ పార్టని గుర్తు చేశారు.బి ఆర్ ఎస్ నాయకులకుఒక చట్టం వేరేవాళ్లకు ఒక చట్టమా? పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదన్నారు.డాక్టర్ కడియం కావ్యకు బీఫామ్ ఇచ్చి ఎన్నికల ఖర్చుకు నిధులు ఇచ్చామని అంటున్నారని ఇది నిజమని నిరూపిస్తే పదవులకు రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.నిరూపించలేకపోతే పల్లా ఎమ్మెల్యే పదవికి రాజీనామాచేస్తావా?అన్నారు.బిఆర్ఎస్ నాయకుల ఇద్దరి మూతులు పగిలే విధంగా భారీ మెజారితో గెలిచి చూపించామన్నారు నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్లు కాదు కదా 8పైసలు కూడా తీసుకు రాలేని వారు ఇప్పుడుఇస్తానుసారంగాఅంటున్నారన్నారు మళ్ళీ మరుసటి రోజే ఇవన్నీ గతంలోనే తేవాలని అనుకున్నాం కానీ కడియం శ్రీహరే అడ్డుకున్నాడని అంటున్న వారికి ఇంతకన్నా సిగ్గు లేని మాటలు ఏమైనా ఉంటాయా? చెప్పడానికైనా సిగ్గు అనిపించాలని విరుచుకు పడ్డారు.800కోట్ల అభివృద్ధి పనుల వివరాలను మీడియా ముందు ఉంచానని,ఆపనులకు సంబందించిన జీవోలవి ఎప్పుడు వచ్చాయో తేదీలతో సహా ముందున్నాయని తెలిపారు.ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు..కడియం శ్రీహరి కుటుంబ సభ్యులు దేవునూర్ గుట్టలలో 2వేల ఎకరాలను ఆక్రమించుకున్నారనడం.రెండవ రోజు బినామీ పేర్లతో 50ఎకరాలు పట్టా చేయించుకున్నారనడం సిగ్గు చేటుగా ఉందన్నారు.అటవీ శాఖ నోటిఫికేషన్ లో లేని పట్టా భూములను రైతులకు చెందాలని కలెక్టర్ను కోరానని తెలిపారు.దేవునూర్ అటవీ భూములలో ఒక గుంట భూమి కబ్జా చేస్తే రాజకీయ జీవితంలో ఒక ఎకరం బినామీ పేరుతొ పట్టా చేయించినట్లు నిరూపిస్తే మీఇంట్లో గులాంగిరి చేస్తానని లేకపోతే మాఇంట్లో పల్లా గులాంగిరి చేయాలన్నారు. దీనిపై ఆయొక్క వెధవ ఇంత వరకు స్పందించలేదని తెలంగాణ చీము నెత్తురు ఉంటే సవాల్ను స్వీక రించాలాన్నారు. బొచ్చు కుక్కను కాదనీ కాపలా కుక్కను అంటున్నాడని ఏదైనా కుక్క కుక్కే కదా అని ఇప్పుడు ఈబొచ్చు కుక్క కొన్ని పిచ్చి కుక్కలను తయారు చేశాడన్నారు.ఆపిచ్చి కుక్కలతో సోషల్ మీడియాలో దుర్మార్గమైన పోస్టులు పెట్టిస్తున్నాడని,మండి పడ్డారు.నాతల్లీపై పోస్టులు పెడుతున్నారని,నీకు కూడా ఒక తల్లి ఉంది కదా?ఇలా%శీ%టీ కన్న తల్లిపై కనీస గౌరవం లేదు వెధవలకనిఆన్నారు.అనుచిత పోస్టులు పెట్టె వారిని ఎవ్వరిని వదిలి పెట్టనన్నారు.కడియం శ్రీహరి దగ్గర పల్లా రాజేశ్వర్ రెడ్డి పేరు పెట్టుకొని చదువుకో అప్పుడు తెలుస్తుందన్నారు. ఒక్కరూపాయి కూడా కాంట్రాక్టును కేసీఆర్ దగ్గర తీసుకున్నానా?అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా పల్లా సంపాదించుకున్నావని ఆన్నారు.దమ్ముంటే ఇప్పటికైనాఅభివృద్ధిలో పోటీ పడదామని,ఎజెండా అంతానియోజక వర్గ అభివృద్ధి మాత్రమేనన్నారు. ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విదంగాచూస్తానన్నారు.ప్రజల ప్రేమనే నా ఆస్తని తెలిపారు.పల్లా లాగా హైదరాబాద్లో ఉంటూ గెస్ట్ లాగా వచ్చి పోనని ఆన్నారు.ఇప్పటికైనా నిరూపించలేకపోతే పల్లా ఒక వెధవని వదిలేస్తానని.పిచ్చికుక్కలన్నింటికి ఈబొచ్చు కుక్క లీడర్ అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆన్నారు.

## జెడ్పిహెచ్ఎస్ కంబాలపల్లి ఉపాధ్యాయుల

# బడి బాట కార్యక్రమం






## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదం

# గొప్ప నినాదం

- ప్రస్తుతం దేశంలోనే రాజ్యాంగంపైన దాడి
- మొత్తం రాజ్యాంగాన్నే మార్చే కుట్ర జరుగుతుంది
- రాజ్యాంగాన్ని రక్షించుకుంటే మనల్ని కాపాడుతుంది
- పరిరక్షణ కోసం మనందరం కలిసి పోరాడాలి




**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 12** బాపును స్మరించుకుందాం, అంబేద్కర్ను గౌరవించుకుంటు, రాజ్యాంగాన్ని కాపాడు కోవడానికే జైబాపు జైభీమ్ జైసంవిధాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ లకావత్ ధన్వంతిలు ముఖ్య అతిథులుగాపాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, జై బాపు జైభీమ్ జైసంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామగ్రామాన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఏప్రిల్ 14వ తేదీ ఉదయం 9గంటలకే నియోజకవర్గలోని అన్ని గ్రామాల వీధుల్లో జాతీయ జెండా,మహాత్మా గాంధీ అంబేద్కర్ల చిత్ర పటాలతో కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని పాదయాత్ర చేయాలని సూచించారు.గ్రామంలోని ప్రధాన కూడలిలో అంబేద్కర్,బాపు చిత్ర పటాలకు నివాళులు అర్పించాలని అనంతరం గ్రామాల నుండి మండలకేంద్రాలకు చేరుకొనిసుమారు1000 మందితో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించాలన్నారు.ఈకార్యక్రమానికి సంబందించిన జెండాలు, కరపత్రాలు, బాపు, అంబేద్కర్ చిత్రపటాలు ఇతరసామాగ్రిలను గ్రామాలకు చేరుకోవాలని ఈబాధ్యత మండలపార్టీఅధ్యక్షులదేనని స్పష్టం చేశారు.జైబాపు జైభీమ్ జైసంవిధాన్ నినాదం గొప్ప నినాదామని అన్నారు. దేశానికి అహింసా మార్గంలో స్వాతంత్రం తీసుకువచ్చిన బాపు ను మర్చిపోతున్నారని, దేశంలో ప్రస్తుతం గాడ్సేల పాలన సాగుతోందని ఇది దేశానికి చాలా ప్రమాదామని తెలిపారు. బాపు, అంబేద్కర్ల ఔన్నత్యం గురించిభావితరాలకు తెలపాల్సిన అవసరము%శీ%ధని తెలిపారు. అలాగే దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన వ్యక్తి మన డాక్టర్ బిఆర్ అంబేద్కరని ఆయనను అన్ని దేశాలు ప్రపంచ మేధావిగా అభివర్ణింస్తుంటే బీజేపీ వాళ్ళ అంగీకరించడం లేదని ఆరోపించారు. ఎందుకంటే వాళ్లకు కులం అడ్డువస్తుందని అందుకే వాళ్ళు జిర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అందించిన హక్కులు,రిజర్వేషన్లు కల్పించక పోతే దేశం ఏనాడోచీలిపోయేదనితెలిపారు. రాజ్యాంగంపైన దాడి జరుగుతోందని,మార్పులు చేయాలని, మొత్తమే మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇది చాలా ప్రమాదమని రాజ్యాంగాన్ని కాపాడుకుంటే మనల్ని కాపాడుతుందని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం మనందరం కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతీ ఒక కాంగ్రెస్ కార్యకర్త సమన్వయంతో కలసి విజయ వంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా,నియోజకవర్గస్థాయి పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంబాలపల్లి స్కూల్ హెచ్ఎం.శ్రీరాం రమేష్‌బాబు పదవీవిరమణ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి రూ.10,000 విరాళం



**కంబాలపల్లి, ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** స్థానికంగా ఉన్న కంబాలపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాం రమేష్‌బాబు తన పదవీవిరమణ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కోసం రూ.10,000 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. ఉప్పలయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం దాతలు తమ వంతు సహాయాన్ని అందించడాన్ని అభినందనీయంగా పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి ఆర్. శ్రీధర్ రెడ్డి, సోహెన్ బీ, కె. శ్రీనివాసరావు, శిబారాణి, సతీష్ కుమార్, సోమేశ్వర్, ఝాన్సీ, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వీరభద్రం, ఎం. వెంకటేశ్వర్లు, యం. యుగేందర్, కవిత తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారం తీసుకోండి - ఆరోగ్యంగా ఉండండి

### ధన్వాడ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం



**కాటారం,ఏప్రిల్ 12 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో శనివారం రోజున పోషణ పక్వాడ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు,బాలింతలకు,చిన్నారులను బరువులు తీసి ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలను అవగాహన కల్పించారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల చిన్నారులు, బాలింతలు,గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఆరోగ్యమే మహా భాగ్యమని వివరించారు. ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో అవగాహన కల్పించారు. అలాగే చేతులు శుభ్రం చేసుకోవడంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కారెంగుల శ్రీలత,తిత్తుల రజిత,ఏఎన్ఎం,ఆశా రజిత,లబ్ధిదారులు, బాలింతలు,గర్భిణీలు పాల్గొన్నారు.

# సెలవు రోజులలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరణ

### కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు

**కాటారం,ఏప్రిల్ 12 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రంలో సెలవు రోజులలో కూడా రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించ బడునని కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు ఒక ప్రకటనలో తెలియజేసాడు. వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేశాడు. ఇట్టి దరఖాస్తులను ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎంపిడిఓ కార్యాలయం ప్రజా పాలన సేవా కేంద్రంలో స్వీకరించబడుమని,ఇట్టి అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోగలరని కోరారు.



## జెడ్‌పిహెచ్ఎస్ కంబాలపల్లి ఉపాధ్యాయుల

# బడి బాట కార్యక్రమం

◆ ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాలపై అవగాహన

**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 12, నవభూమి :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కంబాలపల్లి ఉపాధ్యాయులు శనివారం విద్యార్థుల చేర్పింపు కార్యక్రమంలో భాగంగా బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రెడ్యాల, సోమ్లాతండా, కొల్లాపురం, బొద్దుగొండ గ్రామాల్లో విజయవంతంగా అమలు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులను కలుసుకుని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించడంవల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ముఖ్యంగా పిఎం శ్రీ (ప్రధాన్ మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకం ద్వారా కంబాలపల్లి పాఠశాలలో కంప్యూటర్ విద్య, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఇతర శిక్షణలు అందుబాటులో ఉన్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, ఆరోగ్య పర్యవేక్షణ, స్కాలర్‌షిప్‌లు వంటి సదుపాయాలు కూడా అందుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొల్లపల్లి ఉప్పలయ్య, ఉపాధ్యాయులు రాచకొండ శ్రీధర్ రెడ్డి, కెన్నా శ్రీనివాసరావు, మల్లా వెంకటేశ్వర్లు, పొట్లూరి రాజేశ్వరి, సరిరాం, నవీన, శివలు పాల్గొన్నారు. గ్రామస్థుల నుంచి ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. తల్లిదండ్రుల సహకారంతో మరిన్ని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ఈ కార్యక్రమం దోహదం చేస్తుందని ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేశారు..





## రోటరీ గవర్నర్ శరత్ చౌదరి పర్యటనలో

# ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్ల విరాళం





**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 11 నవభూమి ప్రతినిధి:** రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ రొటేరియన్ కె. శరత్ చౌదరి అధికారిక సందర్శనలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్‌ను శుక్రవారం రోజున సందర్శించారు. క్లబ్ అధ్యక్షుడు గూడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక బృందావన్ గ్రాండ్ హొటల్లో సాయంత్రం 7 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంలో ముఖ్య అతిథి శరత్ చౌదరి మాట్లాడుతూ, రోటరీ ఇంటర్నేషనల్ గత 119 సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా శాంతి స్థాపన, వ్యాధుల నివారణ, నీటి–పారిశుద్ధ్యం, తల్లి–శిశు సంరక్షణ, ప్రాథమిక విద్య, ఆర్థిక–సామాజిక అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి ఏడు ప్రాధాన్యతా రంగాలలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని అన్నారు. మహబూబాబాద్ క్లబ్ ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ డిస్ట్రిక్ట్ 3150లో ప్రత్యేక స్థానం సంపాదించుకుని అనేక అవార్డులు గెలుచుకుంటోందని పేర్కొన్నారు. అధ్యక్షుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ క్లబ్ గత 15 సంవత్సరాలుగా రోటరీ లక్ష్యాలను అనుసరించి పట్టణం – పరిసర గ్రామాల ప్రజలకు విశిష్టమైన సేవలందిస్తున్నదని, భవిష్యత్తులో సేవా విస్తృతిని పెంచే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు అందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని గవర్నర్‌ను కోరారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు రోటరీ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో 10 కంప్యూటర్లను పంపిణీ చేశారు. కల్వల, రాజోలు, బ్రాహ్మణపల్లి, గుండ్రాతిమడుగు పాఠశాలల ఉపాధ్యాయులు ఈ సమావేశానికి హాజరై కంప్యూటర్లను స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ గవర్నర్ బి. సాంబశివరావు, రీజినల్ జాయింట్ సెక్రటరీ తోట వైద్యనాథన్, క్లబ్ వ్యవస్థాపక సభ్యుడు వద్దుల సురేందర్ రెడ్డి, కార్యదర్శి వేమిశెట్టి కిషోర్ కుమార్, కోశాధికారి జంగాల విజయ్ కుమార్, జిల్లా బాధ్యులు డాక్టర్ డోలి సత్యనారాయణ, బిక్కి వెంకటేశ్వర్లు, తోరణాల నాగేశ్ కుమార్, పొక్కుల సదానందం, కోడారి నాగేంద్రరావు, బొల్లం శ్రీనివాస్, కళ్లెం వెంకట్ రెడ్డి,





గిరిధర్ గుప్తా, ముల్లంగి మోహన్ రెడ్డి, సాదు మహిపాల్ రెడ్డి, తోడేటి వెంకన్న, నల్ల లక్ష్మీనరసింహారావు, సంతన్ రామరాజు, శివకుమార్, జంగాల నరసింహారావు, వనమాల సురేష్ పాల్గొన్నారు. పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, తండ సదానందం, వంగ సురేష్, భద్ర నాయక్, సూర్య ప్రకాష్, నరసింహచారి, వీరభద్రం కంప్యూటర్లను స్వీకరించగా, కార్యక్రమానికి మీడియా ప్రతినిధులు హాజరయ్యారు.

# టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత విద్య టాలెంట్ పరీక్ష

## టీఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్



**మంగపేట, ఏప్రిల్ 12(నవ భూమి):** ఈనెల 24వ తేదీన టీఎస్ యు టి ఎఫ్ ఆధ్వర్యంలో ఏటూర్ నాగారంలో నిర్వహించే ప్రవేశ పరీక్షకు నమోదు చేసుకొవాలని టీఎస్ యుటిఎఫ్ మంగపేట మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్. (పిపి టి) వారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతిభా వంతులైన గ్రామీణ, పేద ,బడుగు బలహీన, వర్గాల నిరుపేద విద్యార్థులకు 5వ తరగతి నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించే లక్ష్యంతో ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తున్నారు.దానిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 4, 5 ,6 తరగతి విద్యార్థులు అర్హత పరీక్ష రాసి 5, 6 ,7 తరగతులలో ప్రవేశం పొందుతారు.దీనికోసం 80 మార్కులకు ఈ ప్రవేశ పరీక్ష ఉంటుంది. తెలుగు గణితం ఆంగ్లము మరియు పరిసరాల విజ్ఞానం నుండి ప్రశ్నలు ఇవ్వబడతాయి. ఒక్కొక్క సబ్జెక్టుకు 20 మార్కుల చొప్పున మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు మరియు ఒక్క మాటలో జవాబు రూపంలో ప్రశ్నలు ఉంటాయి. ఈ పరీక్షలో అర్హత పొందిన విద్యార్థులకు వారి ప్రవేశం పొందిన తరగతి నుండి డిగ్రీ ఆపై విద్య వరకు ఉచిత హాస్టల్ ప్రవేశంతో కూడిన ఉచిత విద్యను అందజేస్తారు. ముఖ్యంగా గ్రామీణ నిరుపేదలు మరియు తల్లిదండ్రులు లేని విద్యార్థులు అర్హులు.ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస్ కోరారు .పరీక్ష రాయడానికి %ఫ్ర్జూం://టశీతీఎం.స్రశీవ/బస్రఇఇం4ఇం8శీఇఃవీఖఎాపీ%7 గూగుల్ ఫామ్ నింపి మీ పేరు ను చేసుకోగలరు.వివరాలకు 9390149422 ఫోన్ నంబర్ ను సంప్రదించగలరని కోరారు.

# రామాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు



**మంగపేట,ఏప్రిల్ 12(నవభూమి):** మంగపేట మండలం కమలాపురం రామాలయంలో హనుమాన్ భక్తులు గురుస్వామి లింగం పల్లి శ్రీనివాస్ సూచనలతో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి కుటీరంలో స్వాములు అందరు కలిసి శనివారం హనుమాన్ జండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమం లోహనుమాన్ మాల ధరించిన స్వాములు పాల్గొన్నారు.

# మాభూమి రథయాత్రను విజయవంతం చేయండి

## డిఎస్పీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్



**మహాముత్తారం ఏప్రిల్ 12 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ పరిధిలోని వివిధ మండలాల బీసీ ఎస్సీ ఎస్టీల ప్రజానీకం ఏప్రిల్ 14వ తేదీన అదిలాబాదులో జరిగే మాభూమి రథయాత్రను విజయవంతం చేయాలని ధర్మసమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 డా" బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున డాక్టర్ విశారదన్ మహారాజు చేపడుతున్న లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్రకు మంథని నియోజకవర్గంలోని బహుజనులు, అగ్రకుల ప్రజాస్వామ్యవాదులు భారీగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రజాస్వామ్య రక్షణే జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ లక్ష్యం

- కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి
- రాజ్యాంగ పరిరక్షణ కొరకే కాంగ్రెస్ పాదయాత్రలు





**కాటారం,ఏప్రిల్ 12 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలోని దన్వాడ,శంకరాంపల్లి,రేగులగూడెం, ధామెరకుంట,మద్దులపల్లి గ్రామాలలో ఏఐసీసీ, టీపీసిసి ఆదేశాల మేరకు శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని గ్రామాల్లో పాద యాత్ర నిర్వహించారు.గ్రామ వీధుల్లో తిరుగుతూ జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సందేశం ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..భారత రాజ్యాంగాన్ని దేశ సమగ్రతను కాపాడుకునేందుకే కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది అని అన్నారు.రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ,సమానత్వం హక్కులను కాపాడుకుంటూ, మహాత్మాగాంధీ శాంతి,అహింస,సిద్ధాంతాలను పాటిస్తూ,అంబేద్కర్ చూపిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ నడుస్తుందని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, ఎస్సీ సెల్ నాయకులు, ఎస్టీ సెల్ నాయకులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాటారంలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



**కాటారం,ఏప్రిల్ 12 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పలు అభివృద్ధి కార్య క్రమాల్లో పాల్గొననున్నారు.శనివారం ఉదయం కాటారంలోని శ్రీపాద రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారు.అనంతరం డిఎంఎఫ్టీ 50 లక్షల నిధులతో నిర్మించిన కాటారం నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభోత్సవం చేయనున్నారు.కాటారం మండలానికి సంబంధించిన కోటి రూపాయలతో స్పోర్ట్స్ స్టేడియం కాంప్లెక్స్ నిర్మాణం (వాలీబాల్ కోర్టు, బాస్కెట్ బాల్ కోచ్,బ్యాడ్మింటన్ కోర్టు,ఓపెన్ జిమ్,క్రికెట్ నెట్,) శంకుస్థాపన చేస్తారు.తదుపరి 14 లక్షలతో కాటారంలో చిల్డ్రన్స్ పార్క్,2 కోట్లతో పిడబ్ల్యు రోడ్డు దామరకుంట నుండి మానేరు వరకు బీటీ రోడ్,3 కోట్లతో ఒడిపిలవంచ నుండి గూడూరు జెడ్పీ రోడ్డు వరకు బీటీ రోడ్డు,3 కోట్ల 95 లక్షలతో పిడబ్ల్యు రోడ్డు నుండి ధన్వాడ బూడిద పల్లి వరకు బీటీ రోడ్డు,2 కోట్లతో గుండ్రాతుపల్లి నుండి ఉట్లపల్లి పోచమ్మ టెంపుల్ వరకు బీటీ రోడ్డు లకు శంకుస్థాపన చేయనున్నారు. 1కోటి 90 లక్షల రూపాయలతో కాటారం మండలంలోని గ్రామాలలో ఎస్సీ కాలనీలో అంతర్గత సిసి రోడ్లు, సైడ్ డ్రైన్స్ నిర్మాణకు శంకుస్థాపనచేయనున్నారు.కాటారం,మహాముత్తారం,మలహర్ రావు, మహాదేవపూర్ మండలాలకు సంబంధించి ప్రతి మండలానికి ఒక వైకుంఠ రథమును అంబేద్కర్ చౌరస్తాలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి నాలుగు మండలాలకు అంద జేయనున్నారు.కోటక్ మహేంద్ర సిఎస్ఆర్ నుండి అందిస్తున్న అంబులెన్స్ ను పలిమెల మండలానికి మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షలు,అద్దాలు పంపిణీ కార్యక్రమాన్ని బిఎల్ఎం గార్డెన్ కాటారంలో మంత్రి చేతుల మీదుగా కంటి అద్దాలను పేషెంట్లకు అందజేయనున్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ద్వారా మంజూరైన చెక్కులు కాటారం,మహాదేవపూర్,మహాముత్తారం, మలహర్ రావు,పలిమెల మండలాలకు సంబంధించి 243 మంది లబ్ధిదారులకు 1 కోటి 90 లక్షల విలువ వేసి చెక్కులను మంత్రి చేతుల మీది పంపిణీ చేయనున్నారు.ధన్వాడ పాఠశాలలో 100 డేస్క్ బెంచ్ లను కాటారం మండలానికి సంబంధించిన 8 పాఠశాలలకు అందించనున్నారు. సబ్ స్టేషన్ వద్ద 1 కోటి రూపాయలతో ఏర్పాటు చేసిన పిటిఆర్ ను ప్రారంభోత్సవం చేయనున్నట్లు మంత్రి వ్యక్తిగత సహాయకుడు చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలియజేసాడు.

# రాజీవ్ యువ వికాసం గడువుని పెంచాలి

- ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ

**భూపాలపల్లి/మహాముత్తారం ఏప్రిల్ 12 నవభూమి:** రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువును పెంచాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మార్పీఎస్-టీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రాజీవ్ యువ వికాసం పథకం ఆన్లైన్ ప్రక్రియలో తీవ్రమైన సాంకేతిక పరిణామాలు చోటుచేసుకుని దరఖాస్తుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం ఏప్రిల్ 14 వరకు చివరి తేదీ ప్రకటించినప్పటికి 10 వ తేదీ నుండి సర్వర్ ఓపెన్ కాక సామాన్య ప్రజానీకం తీవ్ర గందరగోల పరిస్థితి ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వరుసగా మూడు రోజులు సెలవు దినాలు ఉండడంతో ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ఉండడం వల్ల కూడా సామాన్య ప్రజానీకం అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, ప్రభుత్వం వెంటనే రాజీవ్ యువ వికాసం పథకం యొక్క తేదీని పొడిగించి, సర్వర్ సమస్యను పరిష్కరించి సామాన్య ప్రజానీకానికి అందుబాటులో ఉంచాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల దేవరాజు మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల సతీష్ మాదిగ, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ శీలపాక హరీష్ మాదిగ, మరియు మండల జిల్లా నాయకులు పాల్గొన్నారు..



# అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలి

## అంబేద్కర్ యువజన సంఘం ఆర్గనైజింగ్ రాష్ట్ర కార్యదర్శి దిగొండ కాంతారావు



**మంగపేట,ఏప్రిల్ 12(నవభూమి):** అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలి అని అంబెద్కర్ యువజన సంఘం ఆర్గనైజీ%శీ%గ్ రాష్ట్ర కార్యదర్శి దిగొండ కాంతారావు అన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పరం పూజ్య విశ్వ మేదావీ అట్టడుగు వర్గాల ఆశ కిరణం భారత రాజ్యాంగ నిర్మాత బి. అర్. అంబెద్కర్ 134 వ జయంతి ఉత్సవాలు ఏప్రిల్ 14 రోజున జిల్లా వ్యాప్త%శీ%గా అన్ని వర్గాల ప్రజలు యువజన సంఘ నాయకులు అన్ని ప్రజా సంఘాల మేదావులు గణంగా జరుపుకోవాలని యావత్ సమాజం అంబెద్కర్ చూపిన మార్గంలో నడుచుకొని ముందుకు పోవాలని ప్రభుత్వాలు జయంతి ఉత్సవాలు అదికారికంగా నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. రాజ్యాంగ నిర్మాత సేవలకు నిదర్శనంగా దళిత సమాజం హర్షం వ్యక్తం చేస్తున్నాం అని రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దిగొండ కాంతారావు జిల్లా ఆద్యక్షులు నక్క బిక్షపతి తెలిపారు.

# పౌష్టికాహారంతోనే.. సంపూర్ణ ఆరోగ్యం



**మహాముత్తారం ఏప్రిల్ 12 నవభూమి:** మహాముత్తారం మండలంలోని నిమ్మగూడెం గ్రామపంచాయతీలో అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ... గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యాధులు రోగాలు ప్రబలకుండా రోగ నిరోధక శక్తిని పెంచే పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పౌష్టికాహారంతోనే రక్తహీనతను దూరం చేయవచ్చని తెలిపారు. ఆరోగ్యంతోనే ఆనందం వస్తుందని టీచర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చిడం భాగ్యలక్ష్మి, సిహెచ్. సుజాత, ఇ. స్వప్న, సిహెచ్ అన్నపూర్ణ మరియు ఏఎన్ఎం ఏ.సుజాత, ఆశ వర్కర్ పి.కవిత మరియు అంగన్వాడి ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి రూ.2 లక్షల 50 వేల విరాళం

**స్టేషన్ ఘన్పూర్, నవభూమి ఏప్రిల్ 12** డివిజన్ కేంద్రంలోని శ్రీతిరుమలనాథస్వామి దేవాలయఆవరణలో నూతనంగానిర్మిస్తున్న శ్రీఆంజనేయ స్వామివారి దేవాలయ నిర్మాణానికి కీర్తిశేషులు పిట్టల ఐలయ్య (ఎలక్ట్రిసిటీ) భార్య పిట్టల కోమల, వారి కుమారులు పిట్టల రాముఅక్షితదంపతులు పిట్టల లక్ష్మణ్- దివ్య దంపతులు, పిట్టల రాజేందర్-సంఘవి దంపతులు ముగ్గురు కలిసి2లక్షల50 వేల రూపాయలు ఆలయ అర్చకుడు కలకోట రామానుజ చార్యులుకి విరాళం అందజేసారు .ఈకార్యక్రమంలో యాద శ్రీనివాస్, తెల్లాకుల రామకృష్ణ, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కుంభం నరేందర్ విమల,పుల్లంగల కుమారస్వామి రమాదేవి, బాలబోయినమొగిలియాదలక్ష్మితదితరులు పాల్గొన్నారు.



## ఇండోర్ అవుట్ డోర్ క్రీడ అభివృద్ది పనులకు

# వరంగల్ ఎంపి శంకుస్థాపన



వరంగల్ ఎంపి డాక్టర్,కడియం.కావ్య

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్12** హన్మకొండలోని ఇన్ డోర్ అవుట్ డోర్ క్రీడా అభివృద్ధి పనులకు పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శనివారం శంకుస్థాపన చేశారు. ముందుగా బాలసముద్రంలోని 41 లక్షలతో స్విమ్మింగ్ పూల్ మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం68లక్షలతో డిఎస్ఏ స్టేడియం ప్రత్యేక మరమ్మతులు సుందరీకరణ పనులతో పాటు34 లక్షలతో జిమ్నాస్టిక్ హాల్ ప్రత్యేక మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు.తదనంతరం 90 లక్షలతో వార్మ్ అప్ లాంగ్ జంప్ ట్రాక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.నూతనంగా నిర్మిస్తున్న రెస్లింగ్, కబడ్డీ హాల్స్ పనులను స్వయంగా పరిశీలి%శీ%చి జె.న్ స్టేడియం అభివృద్ధి పనులకు సంబంధించి మ్యాప్ను అధికారులతో కలసి ఎంపీ పరిశీలించారు.ఈసందర్భంగా ఎంపీ డా.కడియం.కావ్య మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో వరంగల్ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చేందుతుందన్నారు.రాష్ట్రప్రభుత్వం విద్యా, వైద్యంతో పాటు క్రీడల అభివృద్ధి కోసం రాష్ట్రంలోనీ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీటను వేసిందని ఈక్రమంలోనే స్టేడియాలను నిర్మిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని ఆన్నారు. నేటియువత ఉద్యో గాలతో పాటు స్వయం ఉపాధిపై కూడా దృష్టి సారించాలని రాష్ట్రప్రభుత్వం కల్పిస్తున్న ఈఅవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు.ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను

# విజయవంతం చేయాలి

- బిఆర్ఎస్ రజోత్సవ సభ పోస్టర్లు ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య
- మాజీ ఎమ్మెల్యే, రాజయ్య



**స్టేషన్ ఘన్పూర్, నవభూమి ఏప్రిల్ 12** ఈనెల 27వ తేదీన వరంగల్లో నిర్వహించే బిఆర్ఎస్ రజోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతంచేయాలని తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పిలుపు నిచ్చారు. చిల్పూర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ విజయవంతం కోసం బిఆర్ఎస్ మండలఇంచార్జి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మార్కెట్ మాలోత్ రమేష్ నాయక్ అధ్యక్షతన బీఅర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయ వంతం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్లను మాజీ ఎమ్మెల్యే తాటికొండ.రాజయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న ఎల్కతుర్తిలోనిర్వహించేభారీబహిరంగ సభకు చిల్పూర్ మండలం నుండి 5 వేల మంది పాల్గొనాలని అన్నారు. మండలానికి, గడచిన పదిసంవత్సరాలు కేసీఆర్ ఎన్నో రకాలుగా మేలు చేశారని,,పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో రోడ్లు, నీళ్ళ విషయంలో కానీ,ప్రత్యేక మండలాన్ని చేసుకోవడంలో అన్నిరకాలుగా అభివృద్ధి చేసుకున్నామని ఆన్నారు.ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో అటు తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతఅభివృద్ధిపథంలో బిఆర్ఎస్ పార్టీ మన అందరి ఇంటి పార్టీగా పనిచేస్తుందని అన్నారు. ప్రతిఒక్కరు ఒక దండువలె ఈయొక్క మహాసభకు కదలి సభను విజయవంతం చేయవలసిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈరజతోత్సవ సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో బీఆర్ ఎస్ నియోజకవర్గకోఆర్డినేటర్ మనోజ్ రెడ్డి, మార్కెట్కమిటి మాజీవైస్ చైర్మన్, బిఆర్ఎస్ మండల ఇంచార్జి మాలోత్ రమేష్ నాయక్, నాయకులు బత్తుల రాజన్ బాబు, రంగు హరీష్,రచ్చ రవిందర్,మాటూరు శ్రీనివా స్, బాలరాజు, భాగ్యలక్ష్మి, లాలు, రవి, రమేష్ , పద్మ,చిల్పూర్ మండలమాజీ ప్రజా ప్రతి నిధులు, పార్టీ ప్రతినిధులు,పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## డా.బీఆర్ అంబేద్కర్ జయంతిని

# ఘనంగా నిర్వహించుకోవాలి

**మహాముత్తారం ఏప్రిల్ 12 నవభూమి:** మహాముత్తారం మండలంలోని గ్రామపంచాయతీలు మరియు అన్ని గ్రామాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో ఏప్రిల్ 14వ తేదీన భారతరత్న, బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం డా" బీఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించుకోవాలని మహాముత్తారం మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రామగిరి రాజు కోరారు. అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో విద్యావంతులు, మేధావులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,అధికారులు, రచయితలు, కవులు, కళాకారులు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు,మహిళలు, యువకులు, ప్రతి ఒక్కరు పాల్గొనాలని రామగిరి రాజు ఒక ప్రకటనలో తెలిపారు.



# కాటారంలో దళిత బంధు లబ్ధిదారుల ఆందోళనలు

## 2 గంటల పాటు ట్రాఫిక్‌కు అంతరాయం

## పోలీసుల జోక్యంతో ఆందోళన విరమించిన లబ్ధిదారులు





**కాటారం,ఏప్రిల్ 12 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో శనివారం రోజున దళిత బంధు లబ్దిదారులు సుమారుగా రెండు వందల మందితో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.రెండు గంటల పాటు రహదారులు వెంట ట్రాఫిక్ కు అంతరాయం కలుగడంతో కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఆందోళన కారులతో మాట్లాడి ఆందోళనలను విరవింప జేసాడు.పోలీసులు నచ్చచెప్పిన వినక పోవడంతో ఆందోళన కారులను పోలీసులు బలవంతంగా విరమింప జేసి అదుపులోకి తీసుకుని ట్రాఫిక్ ను క్లియర్ చేసారు.దళిత బంధు అర్హులైన లబ్ధి దారులకు వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్ పై బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమంలో దళితబందు సంఘం రాష్ట్ర,జిల్లా నాయకులు,మండల నాయకులు, లబ్ధిదారులు,అధికసంఖ్యలో దళితులు,గిరిజన గ్రామాల ప్రజలు,పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలియజేసిన బ్యాట్మెంటన్ క్రీడాకారులు

## కాటారంలో కోటి రూపాయలతో ఇండోర్ బ్యాట్ మెంటెన్ కోర్టుకు నేడు శంకుస్థాపన చేయనున్న మంత్రి శ్రీధర్ బాబు

**కాటారం,ఏప్రిల్ 12 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలోని బ్యాట్మెంట్ క్రీడాకారుల విన్నపం మేరకు ఇండోర్ బ్యాట్మెంటన్ కోర్ట్ కొరకు కోటి రూపాయలు నిధులు మంజూరుచేసినందుకు క్రీడాకారులు అందరు మంత్రి శ్రీధర్ బాబుకుప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఆదివారం రోజున ఉదయం కాటారంలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఇండోర్ బ్యాట్ మెంటన్ కోర్టుశంకుస్థాపన జరుగుతుందని,ఆదివారం జరగబోయే ఇండోర్ బ్యాట్మెంటన్ కోర్టు శంకుస్థాపన కార్యక్రమానికి క్రీడాకారులు అందరు పాల్గొని విజయవంతం చేయగలరని బ్యాట్ మెంటన్ క్రీడాకారులు కోరారు.ఈ కార్యక్రమంలో బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షులు భాను,గౌరవ అధ్యక్షులు పంతకాని సమ్మయ్య,చీర్ల సమ్మిరెడ్డి, ఉపాధ్యక్షులు ఆత్మకూరి కుమార్ యాదవ్,డోంగిరి చంద్రయ్య, గడ్డం కొమురయ్య యాదవ్,రాజారామ్,కుమ్మరి అశోక్,లింగమూర్తి,కడారి శేఖర్,గంట దేవదాస్, మారుపాక రాజు,డోంగిరి రవి తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు

# పూర్తి నమ్మకం పోయింది

- రజతోత్సవ సభను అడ్డుకోవాల్సిన అవసరం కాంగ్రెస్కు లేదు
- బిఆర్ఎస్ పార్టీ కమిషన్ల కోసమేనని, టీంవర్క్అభివృద్ధి కోసమే కాంగ్రెస్
- ఇంకా ప్రజలను మోసం చేయాలనిచూడడం వారి మూర్కత్వమే
- వరంగల్ ఎంపీ, డా.కడియం కావ్య



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్12** బిఆర్ఎస్ పార్టీపై ప్రజలకు పూర్తిగా నమ్మకం పోయిందని వరంగల్ ఎంపి, డాక్టర్ కడియం కావ్య విమర్శించారు.హనుమకొండ జిల్లా కాంగ్రెస్పార్టీ కార్యాలయంలో పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలోపాల్గొని మాట్లాడారు బీఆర్ఎస్‌పై ప్రజలకు పూర్తి నమ్మకం పోయిందని రజతోత్సవ సభను.అడ్డు కోవాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీకి లేదని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. సభకు జనం వచ్చే పరిస్థితి లేకనే ఆనిందను కాంగ్రెస్ పార్టీపై వేయాలని బీఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ రాజతోత్సవాలు ఎందుకు చేసు _న్నారో? ప్రజలకు చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. బీఆర్ ఎస్ అబద్ధాలు నమ్మే పరిస్థితిలో ప్రజలులేరన్నారు.బీఆర్ఎస్ కమిషన్లకోసమే టీంవర్క్ చేస్తే,ప్రజలకు అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ టీంవర్క్ చేస్తుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభావంపై పూర్తిగా తగ్గిపోయిందని,.ఇంకా ప్రజలను మోసం చేయాలని చూడడం వారి మూర?త్వమే అవుతుందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి రాష్ట్ర%శీ%లోని రెండవ రాజధానిగా వరంగల్ను అభివృద్ధి చేస్తున్నారని స్పష్టం చేసారు.జిల్లా అభివృద్ధికి 6 వేల కోట్లను మంజూరు చేశారనీ తెలియజేసారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే వరంగల్ నగరం అన్నిరంగాల్లో అభివృద్ధిలో దూసుకు వెళ్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అందులోభాగంగా మహిళాశక్తి క్యాంటీన్లను, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచితవిద్యుత్500లకే గ్యాస్ వంటిసంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనికే దక్కుతుందన్నారు.వరంగల్ను మెడికల్, ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ హబ్బు తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. వరంగల్లో గత రెండుదశాబ్దాలుగా పెండింగ్లోఉన్నపనులను కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేసి చూపిస్తుందని స్పష్టం చేశారు. వరంగల్ దశాబ్దాల కలను సాకారం చేస్తూ కోచ్ ఫ్యాక్టరీ, ఎయిర్పోర్ట్, టెక్స్టైల్ పార్క్, ఓఆర్ఆర్, కూడా మాస్టర్ ప్లాన్ వంటి అనేక కార్యక్రమాలను దశలవారీగా పూర్తి చేస్తూ వస్తున్నామని తెలియజేసారు. బీఆర్ఎస్ పాలనలో అక్రమంగా సంపాదించిన ఆస్తులను ఇప్పుడు సోషల్ మీడియా మీద ఖర్చుపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని వాటిని రాష్ట్ర ప్రజలు నమ్మేపరిస్థితిలో లేరనివెల్లడించారు.ఈకార్యక్రమంలోవరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ప్రాముఖ్యత గురించి

# ప్రజల్లో అవగాహన కల్పించాలి

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్
- కాటారంలో భారత రాజ్యాంగ స్థూపం ఆవిష్కరణ



**కాటారం,ఏప్రిల్ 12 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో శనివారం రోజున భారత రాజ్యాంగ స్థూపం ఆవిష్కరణ ను మంథని నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ తో కలిసి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆవిష్కరించారు. మొదటగా భారత రాజ్యాంగం సృష్టికర్త డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.తదుపరి రాజ్యాంగ స్థూపం ఆవిష్కరణ చేశారు.అనంతరం ర్యాలీగా బయలుదేరి అయ్యప్ప ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ... భారత రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపర్చిన ప్రతి అంశాన్ని, ప్రతీ ఒక్కరూ చదివి,తెలుసుకోవాలని కోరారు.రాజ్యాంగాన్ని చదివి అర్థం చేసుకుని అందులో డాక్టర్.అంబేద్కర్ పొందు పరచిన అంశాలను అమలులో పెట్టాలని అవగాహన కల్పించారు.రాజ్యాంగం పై అవగాహన అనేది ఎప్పటి కప్పుడు చర్చనీయంగా మారే ముఖ్యమైన అంశమని అన్నారు.దేశంలో రాజ్యాంగ ప్రాముఖ్యత గురించి ప్రజలకు మరింత అవగాహన ఉన్నప్పటికీ ,అట్టడుగు స్థాయి లోని వారికి ఇప్పటికీ దాని గురించి తెలియదని అన్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక హక్కులు,విధుల గురించి ప్రజలకు తక్కువ అవగాహన ఉందని,రాజ్యాంగం లోని ప్రతి అంశాన్ని ప్రజలకు తెలియజేసే విధంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కోరారు.భారత రాజ్యాంగాన్ని అనుగతొక్కే ప్రయత్నం చేస్తున్న పార్టీలు ఈ రోజు రాజ్యాంగం వ్రాసిన డాక్టర్.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఫోటో పట్టుకుని గ్రామాల్లో పాదయాత్రలు చేయడం సిగ్గు చేటని విమర్శించారు.ఈ ప్రభుత్వం దళితుల ను అనుగా తొక్కుతుందని,దళితులను ఎదుగ నివ్వడం లేదని,దళితుల పట్ల చిన్న చూపు చూస్తుందని పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో ఓటుకు అమ్ముడు పోకుండా ధైర్యంగా ఓటు వేయాలని,ఓటుకు అమ్ముడు పోయినన్ని రోజులు మన బతుకులు మారయని అన్నారు.ఈ కార్య క్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మంథని నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్, భూపాలపల్లి మాజీ జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్,మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్,మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,మహిళా నాయకురాలు,అంబేద్కర్ సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రక్తంతో మాజీ ఎమ్మెల్యే పుట్ట దంపతుల ఫోటో చిత్రీకరణ

### కాటారంలో హద్దులు దాటిన అభిమానం



**కాటారం,ఏప్రిల్ 12 నవభూమి ప్రతినిధి:** సాధారణంగా అభిమానానికి ఓ హద్దు ఉంటుంది.రాజకీయ నాయకుడి కైనా సినిమా హిరో కైనా అభిమానులు ఉండటం సహజం వారి వారి అభిమానాన్ని వివిధ రూపాల్లో చాటు కుంటారు.కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా అభిమానం హద్దు దాటి ఓ అడుగు ముందుకు వేసింది.ఓ అభిమాని తన అభిమాన నాయకుడి చిత్రాన్ని ఏకంగా తన రక్తం తోనే తీర్చిదిద్దాడు. కాటారం మండల కేంద్రానికి చెందిన మున్నా అనే మైనార్టీ యువకుడు మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ కు వీరాభిమాని అయితే మున్నా తన అభిమాన నాయకుడు పుట్ట మధూకర్ శైలజ దంపతుల ఫోటోను తన రక్తంతో ఆర్ట్ వేశాడు. శనివారం కాటారం మండల కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో మున్నా ఆర్ట్ వేసిన పుట్ట దంపతుల చిత్రాన్ని అభిమాన నాయకుడు పుట్ట మధూకర్ కు అందజేశారు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మొదట ఆశ్చర్యానికి గురైనా తనంటే ఇంత అభిమానం ఉన్న అభిమాని దొరకడం అదృష్ట మంటూ యువకుడిని అభినందించారు.

# వేయిస్తంభాల దేవాలయంలో పంచముఖి ఆంజనేయస్వామికి పంచామృత అభిషేకం

**హనుమకొండ-నవభూమి :** చారిత్రాత్మక రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని దేవాలయంలో పంచముఖ ఆంజనేయస్వామికి పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం చందనపూజ నాగవెల్లి తమలపాకుల పూజ తులసిమాలతో వడమాలలతో పుష్పమాలలతో అలంకరించి ఆంజనేయస్వామి నామస్తోత్రంలతో పూజలు నిర్వర్తించి చిత్రాన్నం గూడక్షీర నైవేద్యం సమర్పించి నీరాజనా మంత్రపుష్పాలు అర్పించినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు.సీతను అన్వేషిస్తున్న హనుమంతుడు లంకలో ఆమెను కనుక్కున్నాడు ఆ సంతోషంలో అశోకవనాన్ని నాశనం చేశాడు, రావణుడి సైనికులు ఆయనను బంధించి తోకకు నిప్పు అంటిస్తే ఆ నిప్పుతో లంక దహనం చేశారని ఆరోజు చైత్ర పౌర్ణమి రావణుడి సైన్యంపై హనుమంతుడు సాధించిన విజయానికి చిహ్నంగా ఈ వేడుకలను నిర్వర్తించుకోవడం సాంప్రదాయంగా మారిందన్నారు. రావణ సంహారం తర్వాత అయోధ్యకు వచ్చి పట్టాభిశక్తుడైన రాముడు తన విజయానికి ఎంతో దోహదపడిన హనుమంతుని ఆప్యాయంగా ఆలింగనం చేసుకొని ఘనంగా సత్కరించారు. చైత్ర పౌర్ణమి నాడు జరిగిన ఈ సత్కారానికి చిహ్నంగా ఆ రోజున ప్రజలు విజయోత్సవంగా జరుపుకుంటారని, వైశాఖ బహుళదశమి హనుమాన్ జయంతి జరుగుతుందన్నారు. ఈ విజయోత్సవం సందర్భంగా భక్తులందరూ హనుమత్ దీక్షాపరులు హనుమత్ చాలీసా పారాయణం భజనలు సుందరకాండ పారాయణం నిర్వర్తించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేందర్‌శర్మ, మణికంఠశర్మ, ప్రణవ్ వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈవో అనిల్‌కుమార్, సిబ్బంది మధుకర్, భక్తులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ సాక్షిగా బీజేపీ రాజ్యాంగాన్ని

# అణగదొక్కాలని చూస్తుంది

- ◆ రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీతో కలిసి మనం ఈపోరాటం చేస్తున్నాం
- ◆ ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నం
- ◆ పరిరక్షించేందుకు మనమంతా కలిసికట్టుగా పోరాడాలి
- ◆ దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి
- ◆ వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్12** పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని అణగ దోక్కాలని బిజెపి ప్రభుత్వం చూస్తో%శీ%ధని వరంగల్ ఎంపి డాక్టర్,కడియం.శ్రీహరి విమర్శించారు.స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్హాల్లోఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన స్టేషన్ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.రాజ్యాంగ పరిరక్షణకే జై భీమ్ జై బాపు జై సమ్మిదాన్ కార్యక్రమం అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యఅన్నారు.భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి75 సంవత్సరాలు పూర్తయినసందర్భంగా రాజ్యంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. పేద, బలహీనవర్గాల ప్రజలఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికిపేదప్రజలకంటేబడాబాబులు ముఖ్యమని అన్నారు. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ రాజ్యాంగాన్ని అనగదొక్కాలని చూస్తుందని, భారత రాజ్యాంగాన్ని పరి రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైన ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగ రక్షణకు అన్నివర్గాలప్రజలుముందుకురావాలన్నారు. పార్లమెంట్ లో వరంగల్ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసినరోజున కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా బుక్ పట్టుకొని ప్రమాణ స్వీకారం చేశాననితెలియజేశారు.మరోసారి ఈబుక్కు తీసుకుని ప్రజలతో పాటు ముందుకు వెళ్లాల్సినపరిస్థితినిబిజెపితీసుకువచ్చిందని అన్నారు.బిజెపి నిర్బంధ అరాచకాలను అడ్డుకోవాలన్నారు. ఆర్ ఎస్ ఎస్ అధినేత మోహన్ భాగవత్ 1947లో స్వాతంత్రం రాలేదని,రామ మందిరం నిర్మించినప్పుడే మనకు స్వాతంత్రం వచ్చిందని మాట్లాడడం స్వాతంత్రంకోసం ప్రాణాల అర్పించిన వారిని అవమానించడమేనని అన్నారు. కులాలు, మతల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ బిజెపి రాజకీయ పబ్బం గడుపుతుందని ఎంపీ విమర్శించారు. బిజెపి విద్యేశ సెగను పార్లమెంట్సాక్షిగాప్రతిరోజుచూసామన్నారు. ప్రధాని మోడీ చెప్పుకుంటున్న గుజరాత్ మోడల్ వరంగల్కు సమానంగా కూడా లేదన్నారు. గుజరాత్ మోడల్ అంటే ఆదానీ అంబానీ అని ప్రజలు తెలుసుకోవాలన్నారు. మణిపూర్ఘటనపై మోడీఒక్కసారి స్పందించ లేదన్నారు.మోడీకి దళితులు ముస్లింలు పేదవాలన్న గిట్టదని తెలిపారు. అందుకే వారిపై దాడులు జరుగుతున్నాయన్నారు మోడీ మూర?త్వపు పాలులను ప్రజలకు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో బీజేపీకి బుద్ధిచెప్పడం ఖాయమన్నారు. గుజరాత్లో ఉన్న60శాతం మందికి బిజెపి పార్టీని ఓడించాలని ఉద్దేశంతోనే ఉందని తెలియ జేశారు. దేశ ప్రజలకు ప్రేమ పంచాలనే సదుద్దేశంతో రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారని వెల్లడించారు. బిజెపి నాయకులు రాహుల్ గాంధీని అవమానించినా, కుల ఘనన చేసి దాని ప్రకారం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన గొప్పనాయకుడు రాహుల్గాంధని అన్నారు. బడుగు,బలహీన, బహుజన బిడ్డల కోసం పరితపించే వ్యక్తి రాహుల్ గాంధీ అని తెలియజేసారు. ఈపోరాటం మనకోసమే కాదనీ మన భవిష్యత్తుతరాల కోసమేనని స్పష్టంచేసారు. కాంగ్రెస్ కార్యకర్తలు రాహుల్ గాంధీ సైనికులుగా పనిచేస్తూ రానున్న ఎన్నికల్లో రాహుల్ను ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు.జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమం గ్రామంలోని ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలని ఎంపీ డాక్టర్ కడియంకావ్యపిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ లకావత్ ధన్వంతి , జిల్లా,నియోజకవర్గస్థాయి పార్టీ ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో వైభవంగా

# హనుమాన్ జయంతి వేడుకలు

◆ దేవాలయాల్లో ఉదయం నుండే చందన, అభిషేకాలు,హెూమాలు,ప్రత్యేక పూజలు

**కాటారం,ఏప్రిల్ 12 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ దేవాలయాల్లో వేడుకల ను ఘనంగా నిర్వహించారు.వివరాల్లోకి వెళితే దన్వాడ లోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో హనుమాన్ విగ్రహానికి చందన,అభిషేకాలు, హనుమాన్ హెూమం నిర్వహించారు.గారేపల్లి,కాటా రం శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయాలలో ఉదయం నుండే భక్తులు ఆలయాలను దర్శించు కుని ప్రత్యేక పూజలు,చందన అభిషేకాలు, హెూమాలు,వ్రతాలు చేసారు. దేవరాంపల్లి, ేంగుల గూడెం,ధామెరకుంట,కొత్తపల్లి,సుందరాజ్ పేట, చింతకాని,చిదినపల్లి,ఆంకుశాపూర్,గుమ్మల్లపల్లి,గుడూర్,గంగారం,పోతుళ్వాయి,విలాసాగర్ గ్రామాల తో పాటు మండలంలోని అన్ని గ్రామాల హనుమాన్ దేవాలయాలలో హనుమాన్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయాలకు వచ్చిన భక్తులకు ఆలయ పూజారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అంద జేశారు. హనుమాన్ మాలా ధారణ స్వాములు ఇరుముడి తో కొండగట్టు కు బయలుదేరారు. కొంతమంది కాలి నడకతో,కొంత మంది స్వాములు వాహనాలలో కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయ దర్శనానికి బయలుదేరారు.ఈ కార్య క్రమాల్లో హనుమాన్ స్వాములు,భక్తులు,గ్రామాల ప్రజలు,భజన భక్తులు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



